ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.30.12.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జనవరి 10 లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలంటూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది.
2. యూరియా సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
3. దేశంలోనే తెలంగాణ పోలీసింగ్ మొదటి స్థానంలో ఉందని పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి వెల్లడించారు.
4. ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్రంలోని దేవాలయాల్లో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్నారు.

------------------------

**ఓటర్లు**

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జనవరి 10 లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలంటూ ఎన్నికల కమిషన్ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా పట్టణ స్థానిక సంస్థల కమిషనర్లు బాధ్యత తీసుకోవాలని పేర్కొంది. జీహెచ్ఎంసీ, మరో నాలుగు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు మినహా రాష్ట్రంలోని మిగతా పాలకవర్గాలకు ఈ ఏడాది జనవరిలోనే గడువు ముగిసింది. జీహెచ్ఎంసీకి వచ్చే జనవరి, మిగిలిన వాటికి మే వరకూ గడువు ఉంది. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 117మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో వార్డులవారీగా ఓటర్ల జాబితా ప్రచురించాలంటూ ఆయా కమిషనర్లు, కలెక్టర్లు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు.

డెస్క్

--------------------------------

**పార్టీలు**

రాష్ట్రంలోని గుర్తింపు లేని రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు తమ విరాళాలు, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన పత్రాలను గడువులోగా తప్పనిసరిగా సమర్పించాలని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్‌రెడ్డి నిన్న ఆదేశాలు జారీ చేశారు.

డెస్క్

---------------------------------

**తుమ్మల**

యూరియా సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. యాసంగి సీజన్‌కు రాష్ట్రంలో సరిపడా యూరియా నిల్వలున్నందున వాటిని పకడ్బందీగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయంలో నిన్న కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 2 లక్షల టన్నులకు పైగా యూరియా నిల్వలున్నాయని, బుకింగ్ కోసం ఏర్పాటుచేసిన యాప్ ద్వారా 82వేల 59 మంది 2లక్షల 1వేల 789 బస్తాలు కొనుగోలు చేశారని అన్నారు.

జీఎస్

---------------------------------

**భట్టి**

శాసనసభ, మండలిలో సభ్యులడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి, మంత్రులపై ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శాసనసభలోని మొదటి సమావేశ మందిరంలో మంత్రి శ్రీధర్‌బాబు, సీనియర్ అధికారులతో ఆయన నిన్న సమావేశం నిర్వహించారు. శాసనసభ జరుగుతున్న సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పారదర్శకంగా, వేగంగా మంత్రులతో పాటు సభ్యులకు సమాచారం అందించాలని ఆదేశించారు.

డెస్క్

---------------------------

**జూపల్లి**

అబ్కారీ శాఖ ప్రతిష్టను పెంచేలా అధికారులు పనిచేయాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. పదోన్నతులు పొందిన అధికారులు మరింత ఉత్సాహంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. కల్తీ, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని పిలుపునిచ్చారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసి గంజాయి, కల్తీ కల్లు తయారీ, అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని, ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

డెస్క్

------------------------------

**సీతక్క**

తెలంగాణలో పేదరిక నిర్మూలన కోసం కేరళ తరహాలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని, ఇందులో మహిళా సంఘాలను భాగస్వాములను చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. నిన్న ప్రజాభవన్‌లో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల సమావేశంలో సీతక్క మాట్లాడుతూ.. గ్రామాల్లో అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించి, వారి అవసరాలు నివేదిస్తే వారికి గుర్తింపు కార్డులు, ఇళ్లు, ఉపాధి అవకాశాలు, వైద్య సంరక్షణలో సాయం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ పాల్గొన్నారు.

డెస్క్

--------------------------------

**బండి**

నందమూరి బాలకృష్ణ నటించిన ‘అఖండ 2’ సినిమా సనాతన ధర్మ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజెప్పిందని, ఈ సినిమాను ప్రతి భారతీయుడు తప్పకుండా చూడాలని కేంద్ర హోంశాఖ

సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్ లో నిన్న దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి ఆయన 'అఖండ 2' చిత్రాన్ని వీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలిపేలా మరిన్ని సినిమాలు రావాలని ఆకాంక్షించారు.

**డెస్క్**

------------------------

**డీజీపీ శివధర్ రెడ్డి**

దేశంలోనే తెలంగాణ పోలీసింగ్ మొదటి స్థానంలో ఉందని పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి చెప్పారు. ఈ ఏడాది క్రైమ్ రేట్ 2.33 శాతం తగ్గిందని అన్నారు. అలాగే ఈ ఏడాది 509 మంది మావోయిస్టులు లొంగిపోగా, అందులో 23 మంది తెలంగాణకు చెందిన వారు ఉన్నారని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ వార్షిక నివేదిక-2025ను పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి ఈరోజు విడుదల చేశారు. పంచాయతీ ఎన్నికలను అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు డీజీపీ పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్, ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ హైదరాబాద్ పర్యటన వంటి భారీ కార్యక్రమాలను కూడా సక్సెస్ చేసినట్లు తెలిపారు.

**<u>బైట్ డీజీపీ శివధర్ రెడ్డి</u>**

**పీటీసీ - హైదరాబాద్**

--------------------------------

**రేవంత్ తిరుమల**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ లోని తిరుమల వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ఉత్తర ద్వారం గుండా బయటకు వచ్చారు. అంతకుముందు ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనాలిచ్చారు.

**జీఎస్**

---------------------------

**వైకుంఠం**

ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్రంలోని వైష్ణవ ఆలయాల్లో రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆయా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఉత్తర ద్వార దర్శనాలు చేసుకుంటున్నారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదాద్రిలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామిని దర్శించుకున్నారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం వేడుక ప్రారంభమైంది. సంగారెడ్డి జిల్లాకేంద్రంలోని వైకుంఠ పురం శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. జనగామ లోని బానాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, యశ్వంతపురంలోని కోదండ రామాలయంలో ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులకు కల్పించారు. మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, మంచిర్యాల లోని విశ్వనాథ ఆలయంలో, చెన్నూర్ జగన్నాథ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు జరుగుతున్నాయి. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆలయాలకు వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి వస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో వైష్ణవ ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వారం గుండా దర్శించుకుంటున్నారు.
నల్గొండ జిల్లాలో కూడా ఆలయాల్లో ఉత్త ద్వార దర్శనానికి భక్తుల బారులు తీరారు.

**డెస్క్ అండ్ పీటీసీలు**

------------------------------

**పొన్నం**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని తిరుమల తిరుపతి దేవస్థానంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా ఉత్తర ద్వార దర్శనం

చేసుకున్నారు. రాష్ట్రమంతా సమృద్ధి వర్షాలతో , పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగాలని స్వామి వారిని వేడుకున్నట్లు మంత్రి చెప్పారు.

**జీఎస్**

-------------------------

**అడ్లూరి**

రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవనం సాగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో మరో రెండు హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వానికి శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని స్వామిని వేడుకున్నట్లు సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఉత్తర ద్వారంలో దర్శించుకున్న అనంతరం మంత్రి మాట్లాడుతూ...

**బైట్ – అడ్లూరి**

**పీటీసీ - జగిత్యాల**

-----------------------------------

**వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రధాన ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అలాగే, అనుబంధ భీమేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, స్వామి వారి పల్లకి సేవలో పాల్గొని మాట్లాడుతూ...

**బైట్ ఆది శ్రీనివాస్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-----------------------------